## నేడు పెన్షన్ల పంపిణీ కార్యక్రమం

కొండాపురం, నవంబరు 29, ప్రభాతవార్త ః

కొండాపురం మండలంలో శనివారం సామాజిక పింఛన్లను పంపిణీ చేయనున్నట్లు పరిపాలనాధికారి వెంకట సుబ్బయ్య తెలిపారు. డిసెంబరు 1వ తేదీ ఆదివారం కావడంతో 30వ తేదీనే ప్రభుత్వం పెన్షన్లు పంపిణీ చేస్తోందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

## ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తులు చేసుకోవాలి

కొండాపురం, నవంబరు 29, ప్రభాతవార్త ః

ప్రధానమంత్రి ఆవాజ్‌యోజన 2.0పథకం కింద ఇళ్లు లేని ప్రజలు సొంతింటి నిర్మాణం కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఏఈ గురురాజ్ తెలిపారు. లబ్ధిదారులు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, ఆదాయ ప్రమాణపత్రం, బ్యాంకు పుస్తకంతో హౌసింగ్ కార్యాలయంలో పేర్లనమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

## విద్యాజ్యోతి పథకంలో నగదు బహుమతి పంపిణీ



పుల్లంపేట: నవంబర్ 29, ప్రభాతవార్త:

విద్యా జ్యోతి పథకం కింద పుల్లంపేట ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు శాఖ వారి ఆధ్వర్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా మండలంలో మూడు పాఠశాలల నుంచి ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేసి నగదు బహుమతిని బ్యాంకు మేనేజర్ శ్రీనివాసులు శుక్రవారం పంపిణీ చేశారు. పుల్లంపేట కస్తూరిబా గురుకుల పాఠశాల యందు ఈ సేవా కార్యక్రమానికి సంబంధించి నిర్వహించిన సమావేశంలో పుల్లంపేట ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు మాట్లాడుతూ పుల్లంపేట ఎస్‌బివిడి సభ ఉన్నత పాఠశాల, కొత్తపేట జడ్పీ ఉన్నత పాఠశాల, పుల్లంపేట కేజీబీవీ ఉన్నత పాఠశాలలో నుంచి గత సంవత్సరంలో ఆరు, ఏడు, ఎనిమిది, తరగతులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎస్సీ ఎస్టీ విద్యార్థులలో ఒక్కొక్క తరగతి నుంచి ఒక్కొక్కరిని గుర్తించడం జరిగిందన్నారు. ఈ ముగ్గురిలో ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయలు చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతిని అంద చేయడం జరిగిందని వివరించారు. హెడ్ ఆఫీస్ ఆదేశాల మేరకు విద్యా జ్యోతి పథకం కింద ఈ సంవత్సరానికి ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఈ నగదు బహుమతిని వారి వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. దీనిని వారి విద్యా ఖర్చులకు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. తమ శాఖ రూ.150 కోట్లు నికర వ్యాపారాన్ని సాధించి అగ్రగామిగా ఉందని ,ఖాతాదారులు మా సేవలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో శశికళ చంద్రశేఖర్ జగ్గు బాబు, నవీన్, కేజీబీవీ ప్రిన్సిపాల్ రూత్ మేరీ, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈ పంట నమోదు ప్రక్రియ పరిశీలన

పెండ్లిమర్రి, నవంబరు 29, ప్రభాతవార్త:



పెండ్లిమర్రి మండలంలోని ఇసుకపల్లె, మొయిళ్లకాల్వ, రంపతాడు తదితర గ్రామాల్లో ఈ పంట నమోదు ప్రక్రియను మండల వ్యవసాయాధికారి జి.పి.ఓబులేసు పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఓబులేసు మాట్లాడుతూ ఇంత వరకు రబీలో వ్యవసాయ ఉద్యానవన పంటలు 5వేల ఎకరాల్లో సాగు చేయడం జరిగతిందన్నారు. రైతులు ఏ పంట వేశారో పంట నమోదు కూడా అదే చేయించాలన్నారు. ఆ పంటలకు పంటల బీమా, పెట్టుబడి రాయితీ వర్తిస్తాయన్నారు. ఈ పంట నమోదులో ఎటువంటి అవకతవకలు లేకుండా ఖచ్చితంగా పంట నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విస్తరణాధికారి గంగాధర్‌రెడ్డి, క్షేత్రస్థాయి సిబ్బంది సుధీర్ కుమార్, నాగలక్ష్మి, అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

## పుల్లమరాజు భౌతికకాయానికి నివాళులు అర్పించిన మంత్రి



సంబేపల్లె, నవంబరు 29, ప్రభాతవార్త:

సంబేపల్లెకు చెందిన పుల్లంరాజు జిల్లా వవైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పని చేసి ఇటీవల మదనపల్లె మెడికల్ కాలేజీకి బదిలీ అయి పరిపాలనాధికారిగా పనిచేస్తూ ఉన్న అనపర్తి పుల్లంరాజు మృతి పట్ల శుక్రవారం రాష్ట్ర రవాణా యుజన క్రీడాశాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆయన భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పలు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇరు వర్గాల మధ్య ఘర్షణ - కేసు నమోదు





కమలాపురం, నవంబరు 29, ప్రభాతవార్త:

కమలాపురం మండల పరిధిలో అప్పారావుపల్లె గ్రామానికి చెందిన ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఈ మేరకు ఆరు మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఆయన సమాచారం మేరకు గురువారం రాత్రి అప్పారావుపల్లె గ్రామానికి చెందిన రవి శంకర్, వెంకట సుబ్బయ్య, ఎల్లారెడ్డిలతో పాటు లక్ష్మినారాయణరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, వీర నారాయణరెడ్డిలు పాత కక్షల కారణంగా ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో ఒక వర్గంలోని రవి శంకర్‌తో పాటు మరో వర్గంలోని రవిశంకర్‌తో పాటు మరో వర్గంలోని వవీర నారాయణరెడ్డికి రక్త గాయాలయ్యాయన్నారు. కాగా వారిని కమలాపురం సీహెచ్‌సీలో ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స నిమిత్తం రిమ్స్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. ఇరు వర్గాల ఫిర్యాదు మేరకు శుక్రవారం ఆరు మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

## గొలుసు దుకాణాలపై చర్యలు తప్పవు

సిద్దవటం, నవంబరు 29, ప్రభాతవార్త:

మండలంలోని పలు గ్రామాల్లో అక్రమ గొలుసు దుకాణాలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎక్సైజ్ పరిధి అట్లూరు ఒంటిమిట్ట సిద్దవటం గ్రామాల్లో గొలుసు దుకాణాలు ఏర్పాటు చేసి మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవని ఇది వరకే ఆరు మందిపై కేసులు నమోదు చేశామని కొన్ని పల్లె ప్రాంతాల్లో రాబడిన సమాచారం మేరకు పూర్తిగా నిఘా ఉంచామని గొలుసు దుకాణం ఏర్పాటు చేయడం నేరమని ఆయన అన్నారు. పల్లె ప్రాంతాల్లో అక్రమ మద్యం విక్రయిస్తే సమాచారం తెలపాలన్నారు.

## ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డిని కలిసిన జిల్లా విజిలెన్సు మానిటరింగ్ కమిటీ సభ్యులు

పీలేరు, నవంబరు 29 ప్రభాతవార్తః



జిల్లా విజిలెన్సు అండ్‌మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు నేడు బాస్ ప్రతినిధుల బందంతో తెదేపా కలకడ మండల క్లస్టర్ ఇన్‌చార్జి శ్రీనివాసరెడ్డితో కలిసి శుక్రవారం కలికిరి మండలంలోని నగిరిపల్లెలో నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. తన నియామకానికి సహకారం అందించినందుకు కతజ్ఞతలు తెలపడంతో ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌రెడ్డి గారు పాలకుంట శ్రీనివాసులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ నిజంగా అన్యాయానికి గురైన ఎస్సీ, ఎస్టీ ప్రజల సమస్యలను జిల్లా కమిటీ దష్టికి తీసుకెళ్లి పరిష్కారమార్గం చూపాలని కోరారు. ఎమ్మెల్యేనుకలిసి వారిలో తెదేపా నాయకులు సురేష్‌కుమార్‌రెడ్డి, చెంగల శివశంకర్, బాస్ నాయకులు, ముల్లంగి కష్ణయ్య, గురునాధ, హరినాధ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహగర్జన జయప్రదం చేయండి

పీలేరు, నవంబరు 29 ప్రభాతవార్తః



మండలంలోని మాలమహానాడు ఐక్యవేదిక మండల అధ్యక్షులు చీకటిపల్లె మల్లికార్జున ఆధ్వర్యంలో పీలేరు అంబేద్కర్ విగ్రహం వద్ద అఖిల భారత మాల సంఘం జేఏసీ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు ఇచ్చిన రాజ్యాంగ వ్యతిరేక ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు వర్గీకరణ క్రిమిలేయర్ తీర్పును రద్దుచేయాలని డిమాండు చేస్తూ డిసెంబరు 15వ తేదీ ఆదివారం సాయంత్రం 4గంటలకు లక్షలాది మాలలతో గుంటూరు నల్లపాడు రోడ్డు హౌసింగ్ బోర్డు కాలనీ, సీతారామ టవర్ పీఎస్ ఎదురుగా జరిగే బహిరంగ సభకు మాలలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం పోస్టర్లు విడుదల చేయడం జరిగింది. ఈసభకు మాల మేధావులు రాజకీయ నాయకులు,మాల ఉద్యోగులు, అంబేద్కర్ వాదులు,మాల విద్యార్థులు, ఉద్యమ కారులు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని మండల అధ్యక్షుడు మల్లికార్జున కోరారు. ఈకార్యక్రమంలో మాలమహానాడు ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం నారాయణ, చీకటిపల్లె రామాంజులు, వెంకటరమణ, జయరామచంద్రయ్య, మోహన్‌బాబు, కేవి.పల్లె ఊటుపల్లె రమణ, లోకనాథం, వెంకటరమణ సభ్యులు పాల్గొన్నారు.

## రెడ్డెయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌రెడ్డి

కలికిరి,నవంబరు 29 ప్రభాతవార్తః



మండలంలోని ఫత్తేగడ పంచాయతీ కొటాల గ్రామంలోని తెదేపా సీనియర్ నాయకులు నల్లారి కుటుంబం ముఖ్య అనుచరుడైన రెడ్డెయ్య కుటుంబాన్ని శుక్రవారం పీలేరు శాసన సభ్యులు నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. గురువారం రెడ్డెయ్య గుండెపోటుతో మతిచెందాడు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే శుక్రవారం కొటాల గ్రామంలోని రెడ్డెయ్య ఇంటికి వెళ్లి రెడ్డెయ్య మతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులనుపరామర్శించి మీకుటుంబానికి తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు వాసునూరి చంద్రశేఖర్, తెదేపా నాయకులు కొటాల చల్లయ్య, చిన్నరెడ్డెయ్య, దేవేంద్ర, మల్లయ్య, మర్రికుంట పల్లె సర్పంచి ఎ.రెడ్డిరామ్ పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్య సంరక్షణలో చిరుధాన్యాల పాత్ర కీలకం

కలికిరి, నవంబరు 29 ప్రభాతవార్తః



ఆరోగ్య సంరక్షణలో చిరుధాన్యాల పాత్ర కీలకమని కలికిరి కేవీకే కోఆర్డినేటర్ డాక్టర్ మంజుల అన్నారు. కలికిరి కషివిజ్ఞాన కేంద్రంలో గత ఐదు రోజులుగా మహిళలకు చిరుధాన్యాలపై శిక్షణ కార్యక్రమం జరుగుతున్నది. శుక్రవారం కేవీకే కోఆర్డినేటర్ మంజుల మాట్లాడుతూ మహిళలకు పండ్ల రసాలు, పన్నీరు తయారీ, రాగి, కొర్ర, జొన్న, సాముద, సజ్జ , ఊదలు తయారీలపై అవగాహన కల్పించారు. ఈచిరుధాన్యాల పోషకాలు చక్కెర వ్యాధి గ్రహిస్తులకు రక్త బలహీనత కలవారికి స్త్రీలకు, పిల్లలకు ఎంతో ఉపయోగపడుతాయని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్లు శ్రీనివాస్, , నవీన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ గోవుల తరలింపును అడ్డుకున్న బలిజ సంఘం అధ్యక్షులు

బద్వేలు, నవంబర్ 29(ప్రభాతవార్త):



అక్రమంగా గోవులు తరలిస్తున్న వాహనాన్ని శుక్రవారం బలిజసంఘం అధ్యక్షులు సింగంశెట్టి వెంకటసుబ్బయ్య, తోటి బలిజ సంఘ సభ్యులతో కలిసి అడ్డుకున్నారు. వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ హిందువులకు పవిత్రమైన గోవులను కబేళాలకు తరలిస్తున్నట్లు తనకు సమాచారం అందడంతో పలువురు సంఘ సభ్యుల సహకారంతో మైదుకూరు రోడ్డులోని నందిపల్లె వద్ద అడ్డుకోవడం జరిగిందన్నారు. అనంతరం స్థానిక పోలీసుస్టేషన్‌కు తరలించి ఫిర్యాదు చేశామన్నారు.

## సంఘాలకు విరివిగా రుణాలు మంజూరు

తంబళ్లపల్లె, నవంబరు 29, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలోని మహిళా సంఘాలకు విరివిగా రుణాలు అందిస్తామని ఇండియన్ బ్యాంక్ తిరుపతి జోనల్ ఏజీఎం బాల చంద్ర మోహన్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఐకేపీ కార్యాలయంలో మహిళా సంఘాలు, సంఘ మిత్రలు, వీవో సభ్యులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏజీఎం మాట్లాడుతూ మండలంలోని మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి తమ వంతు సహకారంగా రుణాలు పంపిణీకి ముందుకొచ్చినట్లు చెప్పారు. మహిళలు స్వశక్తితో వ్యాపారాలు, ఇతర స్వయం ఉపాధి ద్వారా ఇండియన్ బ్యాంక్ అందించే రుణాలతో ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. మండలంలో 59 మహిళా సంఘాలు రుణ సౌకర్యం పొందే అర్హత గల గ్రూపులు ఉన్నాయని వారు బ్యాంక్ ద్వారా రుణాలు పొందాలని సూచించారు. తంబళ్లపల్లె ఇండియన్ బ్యాంక్ బ్రాంచ్‌లో రూ.20కోట్లు రుణాలు ఈ ఏడాది డిసెంబరు లోపు అందించాల్సి ఉందని చెప్పారు. మహిళా సంఘాలకు రుణాలతో పాటు ముద్ర రుణాలు సైతం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సమీక్షా సమావేశంలో తంబళ్లపల్లె ఇండియన్ బ్యాంక్ మేనేజర్ హరినాథ్ గుప్తా, వెలుగు మండల సమాఖ్య అధ్యక్షురాలు రామలక్ష్మమ్మ, సీసీలు కత్తి నరసింహులు రమణ, ఆదిలక్ష్మి మహిళా సంఘాలు, సంఘ మిత్రలు, వీవో సభ్యులు పాల్గొన్నారు.

## వీఆర్వోల సంఘం అధ్యక్షుడిగా వేణుగోపాల్‌రెడ్డి

తంబళ్లపల్లె, నవంబరు 29, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండల వీఆర్వోల సంఘం అధ్యక్షుడిగా రేణుమాకులపల్లి వీఆర్ఒ డి.వేణుగోపాల్ంరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం తహసీల్దారు కార్యాలయంలో జరిగిన వీఆర్వోల సమావేశంలో వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షుడిగా ఉపాధ్యక్షుడిగా పి.సలీంబాషా, కార్యదర్శిగా సంజీవ్, కోశాధికారిగా నాగరాజు, సలహాదారుగా శంషాద్, కార్యవర్గ సభ్యులు రాజగోపాల్, శ్రీరాములు, వెంకటేష్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం మాట్లాడుతూ మండలంలోని రైతులు, ప్రజలు సమస్యలను నిస్వార్థంగా ఎప్పటికప్పుడు పరిష్కారానికి ఎల్లప్పుడు అందుబాటులో ఉండి ప్రజలకు అధికారులకు వారధిగా పని చేస్తామని హామీ ఇచ్చారు.

# మహిళల ఆర్థిక అభివృద్దే మహిళా మార్ట్ ఉద్దేశం

బద్వేలు రూరల్, నవంబర్ 29 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో పేదరికాన్ని నిర్మూలించి, వారిని ఆర్థికంగా బలపరచడమే మహిళా మార్ట్ ముఖ్య ఉద్దేశమని సెర్ప్ సంస్థ ప్రాజెక్టు ప్రతినిధి శ్రీనివాస్ మరియు డీపీఎం మహిళ మార్ట్ ప్రతినిధి హర ప్రసాద్ రాజ్ లు తెలిపారు. శుక్రవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ పేదరిక నిర్మూలన సంస్థ ముఖ్య కార్య నిర్వహణ అధికారి ఆదేశాలను అనుసరించి ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గోపవరం ఏపీఎం జి. ప్రకాష్ రావు బద్వేల్ ఏపీఎం శైలజ ల ఆధ్వర్యంలో తమిళనాడు రాష్ట్ర గ్రామీనభివృద్ధి, జీవనోపాధులు సంస్థ ప్రత్యేక ప్రతినిధుల బృందం నకు మహిళా మార్ట్ కార్యవర్గ వ్యాపార సమీక్షా సమావేశానికి ఆహ్వానం పలికి ప్రారభించారు. అనంతరం తమిళనాడు రాష్ట్ర ప్రత్యేక బృందవారికీ తెలియజేస్తూ ఆంధ్రప్రదేశ్ సెర్ప్ సంస్థ ప్రతినిధి మాట్లాడుతూ.వ్యాపారం పెంపుదలకు మార్ట్ మీద అవగహన కార్యనిర్వాహన కమిటీని ఏర్పాటు చేయడం, మహిళ మార్ట్ ఉద్దేశమని తెలిపారు అలాగే మహిళ మార్ట్ ద్వారా వ్యాపారంను పెంపు దిశగా అడుగులు వేయాలని మహిళకు సూచించారు., ప్రత్యేక ప్రతినిధులకు, మహిళా మార్ట్ ఏర్పాటు, ఉద్దేశ్యము, గురించి క్లుప్తంగా వివరించడంతో పాటు మహిళా మార్ట్ యొక్క ఉద్దేశ్యము, వ్యాపార బడుదుడుకుల గురించి, తమ రాష్ట్రంలో కూడా ఆంధ్రప్రదేశ్ మహిళా మార్ట్ ప్రతిరూపంగా, తమ రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని ప్రత్యేక ప్రతినిధులు తెలియజేశారు. అలాగే సిద్ధటం రోడ్డు లోని మహిళా మార్ట్ ని సందర్శించి అక్కడ వ్యాపార కార్యక్రమాలు బిలింగ్, చెల్లింపు విధానాలు వ్యక్తిగతంగా పరిశీలించడం జరిగినది. పలు అనుమానాలు నివృత్తి చేసుకొని, కొత్త విషయాలు తెలుసుకుని మహిళా మార్ట్ యొక్క వ్యాపారాన్ని చూసి సంతోషం వ్యక్తపరిచారు. కార్యక్రమంలో మహిళ కార్యవర్గ సభ్యులు, లీగల్ కంప్లైంట్స్ మరియు కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, రెండు మండలాలకు చెందిన మండల సమాఖ్య కార్యాలయ అకౌంటెంట్లు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

## తంబళ్లపల్లెలో శరవేగంగా టీడీపీ సభ్యత్వం

తంబళ్లపల్లె, నవంబరు 29, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె నియోజకవర్గం ఇన్‌ఛార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, మండలంలోని టీడీపీ కుటుంబ సభ్యులు సహకారంతో మండలంలో తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం శరవేగంగా ఊపందుకున్నట్లు టీడీపీ రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షుడు కొటాల శివకుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా రాష్ట్రంలో తెదేపా కార్యకర్తలకు అండగా నిలిచినట్లు చెప్పారు. కార్యకర్తల సంక్షేమమే సీఎం నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. అందుకోసమే కార్యకర్తల సంక్షేమం కోసం ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. రూ.వందతో సభ్యత్వ నమోదు తీసుకున్న ప్రతి కార్యకర్తకు రూ.5లక్షలు ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. అలాగే ప్రమాదవశాత్తు మరణించిన కార్యకర్తలకు మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10వేలు తక్షణ సాయంగా తెదేపా ఇచ్చేలా తెదేపా అధ్యక్షుడు ఏపీ సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ ముందు చూపుతో ఆలోచించి ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో తెదేపా కార్యకర్తలకు తంబళ్లపల్లె ఇన్‌ఛార్జి జయచంద్రారెడ్డి దిక్సూచిఆ నిలిచారని ఏ సమస్య వచ్చినా ఎప్పటికప్పుడు పరిష్కారానికి ముందుండి గతంలో ఏ నాయకుడు చేయని ప్రజాసేవ చేస్తూ అందరివాడిగా నిలిచాడన్నారు. తెదేపా సీనియర్ నాయకులు, కార్యకర్తలు తెదేపా సభ్యత్వంలో చొరవ చూపి జిల్లాలోనే అత్యధిక సభ్యత్వ నమోదుకు సమిష్టిగా పని చేస్తామని చెప్పారు.

## శ్రీ భద్రకాళి అమ్మవారికి దీపాలంకరణ

చిట్వేలి,నవంబర్ 29,ప్రభాతవార్త:



కార్తీక మాసం చివరి శుక్రవారం సందర్భంగా స్థానిక శ్రీ వీరభద్రాలయంలో అమ్మవారికి దీపాలంకరణతో అర్చకులు మృత్యుంజయ ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాహుకాల పూజలు, కుంకుమార్చన, మహా మంగళహారతి దీప ధూప నైవేద్యాలను సమర్పించారు. వరప్రదాయని భద్రకాళి అమ్మవారిసేవల్లో పెద్దఎత్తున మహిళా భక్తుల పాల్గొని సామూహిక కుంకుమార్చన సేవలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఆలయ పెద్దలు భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు.

## తంబళ్లపల్లె అభివృద్ధికి మాజీ సీఎం కిరణ్‌కు వినతి

తంబళ్లపల్లె, నవంబరు 29, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె అభివృద్ధి కోసం తమ వంతు సహకారం అందించాలని మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డిని తంబళ్లపల్లె మాజీ ఎంపీపీ నాగరత్న రెడ్డప్ప వినతిపత్రం సమర్పించారు. శుక్రవారం ఆయన మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డిని కలిసి తంబళ్లపల్లె సమస్యలను వివరించారు. తంబళ్లపల్లె నుంచి కేవలం 6 కి.మీ శివపురం రోడ్డు నిర్మాణం జరిగితే కడప-బెంగళూరు, కడపకు తంబళ్లపల్లె మీదుగా రహదారి ఏర్పడితే రాష్ట్రంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రం హార్సిలీ హిల్స్‌తో పాటు పర్యాటక రంగంలో తల మానికంగా నిలిచిన మల్లయ్యకొండ, పెద్దేరు ప్రాజెక్టు ప్రముఖ పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధితో పాటు పారిశ్రామిక రంగానికి దోహదపడుతుందన్నారు. అదే విధంగా బి.కొత్తకోట, పీటీఎం, ములకల చెరువు మండలాల వారీగా ప్రభుత్వ భూములు విస్తరించి ఉండడంతో పారిశ్రామిక వాడలు నిర్మాణంతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు, వ్యాపార రంగంలో తంబళ్లపల్లె నియోజకవర్గం అభివృద్ధి వైపు నడవడం ఖాయమన్నారు. తంబళ్లపల్లెకు సమీపంలోని చిన్నేరు ప్రాజెక్టులో బోటింగ్ సిస్టంతో పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందన్నారు. తంబళ్లపల్లె శివపురంరోడ్డు పూర్తయితే తంబళ్లపల్లె అన్ని రకాలుగా అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని ఇందుకు సహకరించాలని మాజీ సీఎంకు వినతిపత్రం ఇచ్చారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

- మరో ఇద్దరిపై బైండోవర్ కేసు నమోదు

సిద్దవటం, నవంబరు 29, ప్రభాతవార్త:



సిద్దవటం మండలంలోని పెన్నా పరివాహక ప్రాంతాల్లో మాచుపల్లి, దేగనవారిపల్లి గ్రామాల నుంచి కడపకు ఇసుక అక్రమంగా తరలిస్తుండగా మండల ఎస్సై చిరంజీవి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పెన్నానది నుంచి అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నట్లు సమాచారం రావడంతో తమ సిబ్బందితో కలిసి తనిఖీలు చేయగా బండి, కనుమ రహదారిపై కడపకు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ సీజ్ చేసి తహసీల్దారుకు బదలాయించామని మరో ఇద్దరిపై బైండోవర్ కేసు నమోదు చేశామని గ్రామాల్లోకి గృహ అవసరం నిమిత్తం మాత్రమే ఇసుక వినియోగించుకోవాలని కడపకు తరలిస్తే కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

## పెన్షన్ దారులకు ఒకరోజు ముందే పెన్షన్ పంపిణీ

బద్వేలు అర్బన్, నవంబర్ 29 ప్రభాత వార్త



బద్వేల్ పురపాలక సంఘంలోని సామాజిక పెన్షన్ దారులకు ప్రభ్నుత్వ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిసెంబర్ 1వ తారీఖు ఆదివారం అయినందున ఒకరోజు ముందు అనగా శనివారం ఉదయం 5:30 గం.ల నుండి మొదలవుతుందని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు. కావున అందరూ అందుబాటులో వుండి పెన్షన్ తీసుకోవల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు

పెండ్లిమర్రి, నవంబరు 29, ప్రభాతవార్త:



ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెండ్లిమర్రి జడ్పీ హైస్కూలులో మండలంలోని వివిధ పాఠశ్లాలలకు చెందిన 8 విద్యార్థి బృందాలకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను పెండ్లిమర్రి విద్యాశాఖాధికారి సుజాత ప్రారంభించారు. పోటీలో మొదటి స్థానం ఇసుకపల్లి బృందం నిలిచింది. వీరు కడపలో జరిగే చివరి విడత జిల్లా స్థాయి పోటీలో పాల్గొంటారు. 2వ స్థానంలో నందిమండలం బృందం రన్నర్‌గా నిలిచారు. విద్యార్థులకు 2వ మండల విద్యాశాఖాధికారి గంగాధర్ నాయక్ బహుమతులను అందజేశారు. క్విజ్ మాస్టర్‌గా ఎగువపల్లి ఆంగ్ల ఉపాధ్యాయులు డా.గునిశెట్టి శ్రీనివాసులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పెండ్లిమర్రి ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, వెంకట సుబ్బయ్య, గౌస్, సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బీ ఆక్రమణదారులకు తాఖీదులు

గాలివీడు, నవంబర్ 29(ప్రభాతవార్త):

ఆర్ అండ్ బీ స్థలంలో రేకుల షెడ్లు ఏర్పాటు చేసిన వారికి తాఖీదులు అందించినట్లు తహసీల్దార్ భాగ్యలత పేర్కొన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ నోటీసుల్లో ఉన్న గడువులోపు ఆక్రమణలకు పాల్పడిన వారంతా స్వచ్ఛంధ రేకుల షెడ్లను తొలగించాలని హెచ్చరించారు. లేనిపక్షంలో ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత తీసుకుని రేకులషెడ్లను తొలగించి ఆర్ అండ్ బీ స్థలాన్ని స్వాధీనం చేసుకుంటామన్నారు.

## విద్యార్థులకు ఏపీజీబీ బ్యాంక్ ప్రోత్సాహకాలు

గాలివీడు, నవంబర్ 29(ప్రభాతవార్త):

ప్రభుత్వ రంగంలోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక వినూత్నమైన సేవలకు శ్రీకారం చుట్టింది. శుక్రవారం మండల కేంద్రంలోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ గాలివీడు శాఖ ఆధ్వర్యంలో స్థానిక కేజీబీవీ పాఠశాలలోని ప్రతిభ కనబరిచిన నిరుపేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థినులకు ముగ్గురు కమలమ్మ, అఖిల, రెడ్డిశ్వేతలకు ఒక్కొక్కరికి రూ.5 వేలు చొప్పున నగదు ప్రోత్సాహకాలు చీఫ్ మేనేజర్ వెంకటరావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ శాఖ పరిధిలో ముగ్గురికి ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతిభావంతమైన ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన విద్యార్థినులకు ప్రోత్సాహకాలను అందించడం జరిగిందన్నారు. పేద బాలికలకు ప్రోత్సహించే విధంగా ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ నీరజ, బ్యాంక్ పీల్డ్ ఆఫీసర్ సాయికృష్ణ, విజయ్‌కుమ్రోలతో కలిసి ఆయన విద్యార్థినులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



## ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేయాలి

బద్వేల్ అర్బన్ నవంబర్ 29 ప్రభాతవార్త :



బద్వేల్ ప్రాంతంలో అనేక మంది చిరు వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న నిరుపేద వైశ్యులకు ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా ప్రత్యేక రుణాలు మంజూరయ్యేలా కృషి చేయాలని ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె,వి సుబ్బారావు సెక్రటరీ కొలిశెట్టి నాగరాజుతో పాటు పలువురు కమిటీ సభ్యులు తెలిపారు, శుక్రవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి సన్నిధిలో ఆర్యవైశ్య స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్యకు స్వాగతం పలికి వాసవి మాత సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువా పూలమాలలతో పలువురు కమిటీ సభ్యులు సన్మానం చేశారు, అనంతరం వారు మాట్లాడుతూ బద్వేల్ ప్రాంతంలో అనేక సంవత్సరాలుగా నిరుపేద వైశ్యులు చాలీచాలని వ్యాపారాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేద వైశ్యుల వ్యాపారానికి అవసరమైన వైశ్య కార్పొరేషన్ రుణాలు మంజూరు చేసి వైశ్యల వ్యాపార అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కమిటీ సభ్యులు స్టేట్ డైరెక్టర్ వెంకటసుబ్బయ్యకు సూచించారు ,స్పందించిన ఆర్యవైశ్య కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేదరికంలో ఉన్నటువంటి వ్యాపారస్తులకు స్వయం ఉపాధి కొరకు ప్రత్యేక రుణాలు మంజూరయ్యేలా కృషి చేస్తామన్నారు, కడప జిల్లా ప్రాంతంలో అనేకమంది వైశ్యులకు ప్రత్యేక రుణాలు మంజూరి చేపించి వారి సమస్యలకు తాము ఎల్లవేళల అందుబాటులో ఉంటానని తెలిపారు, అనంతరం ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి మాజీ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి, జూటూరు పద్మ, కళ్యాణి, పేర్ల కళ్యాణి బచ్చు తాయారమ్మ,తో పాటు పలువురు మహిళలు పరిటాల వెంకటసుబ్బయ్యకు శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, మునగ చలమయ్య, ఉరిమి సుబ్బారావు, భార్గవ్, వినోద్ కుమార్, సుదర్శన్ కోట సుబ్బారావు, కొలిశెట్టి సుబ్బారావు, పలువురరు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## పందిని ద్విచక్ర వాహనంతో ఢీకొన్న వ్యక్తి మృతి

కె.వి పల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త ః



మండలంలోని వగళ్ల సమీపంలో శుక్రవారం పందిని ద్విచక్ర వాహనం తో ఢీకొని రంగనాథ్ అనే వ్యక్తి మృతి చెందాడు. పీలేరుకు చెందిన రంగనాథ్ గత కొంతకాలంగా వివిధ వ్యాపారాలు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. చిన్నచిన్న అప్పులు కొంతమందికి ఇచ్చి ప్రతివారం వసూలు నిమిత్తం తిరిగేవారు అందులో భాగంగా శుక్రవారం ద్విచక్ర వాహనంలో వస్తుండగా పంది అడ్డు రావడంతో దానిని ఢీ కొట్టి కిందపడ్డాడు. తలకు బలమైన గాయమైంది. పోలీసులు 108 వాహనంలో పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు చికిత్స పొందుతూ అక్కడే మృతి చెందాడు.

WANTED

I.T.I Electrical & Electrionics, Bc-A(W) For the Post of Skilled Contractor Labour Contact: M/s SN Constructions. Kadapa

## సాధకులకు కల్పవృక్షం భగవద్గీత

రాజంపేట, నవంబర్,29, ప్రభాతవార్త



వ్యాసభగవానుడు భగవద్గీత యొక్క అమూల్య సందేశాన్ని భావితరాలకు అందించడం కోసమే మహాభారతంలో పదులపరచాడని ఇవి మానవులకు ఆశాదీపం గాను సాధకులకు కల్పవృక్షం వంటిదని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ పేర్కొన్నారు. మండలంలోని ఊటుకూరు నడిమి వీధి రామాలయంలో జరుగుతున్న ధార్మిక కార్యక్రమాలలో భాగంగా మూడవరోజు భగవద్గీత విశిష్టత పైన ధార్మికోపన్యాసం చేశారు. హిందూ ధర్మ ప్రచార పరిషత్ జిల్లా ప్రోగ్రాం అసిస్టెంట్ గోపి బాబు పర్యవేక్షణలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో గంగనపల్లి వెంకటరమణ మాట్లాడుతూ ఉపనిషత్తుల సారమైన భగవద్గీత సామాన్య మానవుడికి వ్యాసభగవానుడు అందించి మహోపకారం చేశాడని ఆయన పేర్కొన్నారు. మానవులందరూ జ్ఞాన, భక్తి, కర్మ, ధ్యానాల ద్వారా భగవంతుని చేరుకునే మార్గాలను భగవద్గీతలో శ్రీకృష్ణ భగవానుడు అర్జునుడికి బోధించాడన్నారు. కర్తవ్య విముఖుడైన అర్జునుని కార్యోన్ముఖున్ని చేసి ముందుకు నడిపించిన విషయమే భగవద్గీత అంటూ ఆయన సోదాహరణంగా వివరించారు. అనంతరం యూపీ రాయుడు, తంబా సుబ్రహ్మణ్యం, నాగభూషణం రాజు తదితరుల భజన బృందం చేసిన భజనలు భక్తులను విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు అయ్యపురాజు చంద్రశేఖర్, హరిరాజు, పెమ్మా సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి, సిద్ధవటం రామ్మోహన్, జయమ్మ, కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్1 న భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీలు

రాజంపేట, నవంబరు 29 , ప్రభాత వార్త

వచ్చే నెల డిసెంబర్ 1న ఆదివారం ఉదయం 10 గంటల నుంచి రాజంపేట మండలం మన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థినీ, విద్యార్థులకు భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీలు జరగనున్నాయి. హిందూ ధర్మ ప్రచార పరిషత్తు అన్నమయ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరగనున్నాయని జిల్లా ప్రోగ్రామ్ అసిస్టెంట్ గోపి బాబు, ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణలు శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. 6, 7 తరగతులు ఒక విభాగంగాను 8, 9, 10 తరగతులు ఒక విభాగంగాను, 18 సంవత్సరాల లోపు వారు, 18 సంవత్సరాల పైబడిన వారు ఇలా మొత్తం నాలుగు విభాగాలలో పోటీలు జరుగుతాయని వారు తెలియజేశారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారంతో పోటీలలో పాల్గొనాలని వారు కోరారు. ఒక్కో విభాగం నుంచి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన వారికి బహుమతులను ప్రదానం చేయడం జరుగుతుందని చెప్పారు. భగవద్గీతలోని 6వ అధ్యాయం ఆత్మ సంయమ యోగంలోని 47 శ్లోకాలను విద్యార్థినీ, విద్యార్థులు చెప్పాల్సి ఉంటుందన్నారు. 18 సంవత్సరాలలోపు, 18 సంవత్సరాలకు పైబడిన వారు సంపూర్ణ భగవద్గీతపై పోటీలలో పాల్గొనాల్సి ఉంటుందని వారు తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఈ పోటీలలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

## ఇంటి సంబంధించిన పత్రాలు అందజేయాలి

రామాపురం నవంబర్ 29, ప్రభాతవాక

రాయచోటి నియోజకవర్గంలోని అన్ని మండలాలకు పక్క గృహాలకు అర్హులైన లబ్ధిదారులు కులము ఆదాయము ఇంటికి సంబంధించిన డాక్యుమెంటను ఆయా మండలాల సంబంధించిన హౌసింగ్ కార్యాలయాల్లో అందజేయాలని హౌసింగ్ డిఇఈఎన్ ఎం ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా రామాపురంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పక్కా గృహాలు మంజూరైన లబ్ధిదారులు వారికి సంబంధించిన కులము ఆదాయము ఇంటికి సంబంధించిన డాక్యుమెంట్సు వెంటనే ఆయా మండలాల హౌసింగ్ కార్యాలయానికి అందజేయాలన్నారు. ఒకవేళ అందజేయని పక్షంలో మంజూరైన పక్కా గృహాలు రద్దు అవుతాయన్నారు. అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## సూపర్‌సిక్స్ గాలికి.. రెడ్‌బుక్ పరిపాలనకి

### విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చింతల



వాల్మీకిపురం, నవంబర్ 28 ప్రభాతవార్త:

సూపర్ సిక్స్ పథకాలను గాలికొదిలేసి రాష్ట్రంలో రెడ్‌బుక్ పరిపాలనను పాలిస్తున్నారని పీలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మూరేవాండ్లపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చింతల మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు భయభ్రాంతులకు గురయ్యేలా ఎక్కడికక్కడ దోపిడిలు, మహిళలు, చిన్నారులపై అత్యాచారాలు జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. పనిగట్టుకొని వైసిపిపై నిందలు వేయడం తప్ప రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులకు చేసిందేమి లేదన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని, మహిళలకు రక్షణ కొరవడిరదన్నారు. తక్కువ ధరకు నాణ్యమైన మద్యం అని ప్రచారం చేస్తూనే పక్క రాష్ట్రాలకన్నా అధిక ధరలకు అమ్ముతున్నారని, ఊరూరా యథేచ్ఛగా బెల్ట్‌షాప్‌లు వెలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నీళ్లభాస్కర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ రెడ్డి అర్జున్ రెడ్డి, నాయకులు ద్వారకనాథ రెడ్డి, కేశవ రెడ్డి, వేమనారాయణ రెడ్డి, రమేష్, భాస్కర్, వాసుదేవ పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల ఏవో గుండెపోటుతో మృతి

మదనపల్లి క్రైమ్, నవంబర్ 29 ప్రభాతవార్త.

మదనపల్లె మెడికల్ కళాశాల పరిపాలన అధికారి ( ఏవో) పి పల్లంరాజు (56) గురువారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. రాయచోటి మండలం సంబేపల్లికి చెందిన పల్లంరాజు ఈ ఏడాది డ్రైవర్లు రాయచోటి నుంచి బదిలీపై మెడికల్ కళాశాల ఏవోగా మదనపల్లికి బదిలీపై వచ్చారు. గురువారం విధులు పూర్తిచేసుకుని ఇంటికి వెళ్లిన అతను అర్ధరాత్రి గుండెపోటు రావడంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇతనికి భార్య రాజ్యలక్ష్మి, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఏవో ప్రదీపట్ల మదనపల్లి మెడికల్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ శివరామకృష్ణ, ఇన్చార్జి మెడికల్ సూపరింటెండెంట్ గాయత్రి, ఆర్ ఎంఓ ప్రసాదరాజు, వైద్య సిబ్బంది దిగ్భ్రాంతికి లోనయ్యారు.

## జాబ్ మేళాలో ఆర్టిడి కళాశాల విద్యార్థుల ఎంపిక

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 29 తర్వాతవార్త :

స్థానిక రాణి తిరుమల దేవి కాలేజ్ ఆఫ్ సైన్సెస్ విద్యార్థినిలు ఒమేగా హెల్త్ కేర్ వారు నిర్వహించిన జాబ్ మేళలో మెడికల్ కోడింగ్ విభాగానికి సంబంధించి ఫైనల్ ఇయర్ బయోటెక్నాలజీ గ్రూపుకు చెందిన 8 మంది ఎంపికయ్యారని వారిలో జీవీస్ స్వప్న , భూషర ఫీర్ దోస్, ఆర్ భవ్య, కేవీస్ రోషన్, ఎం మైథ్లీ, కే నాజియా, టి సాయి లావణ్య, వై వి స్రవంతి వీరందరూ ఒమేగా హెల్త్ కేర్ బెంగళూరు వారి నిర్వహించిన ఆన్లైన్ క్యాంపస్ డ్రైవ్ లో రిటన్ టెస్ట్ మరియు ఇంటర్వ్యూల ద్వారా మంచి మార్కులు సాధించి ఎంపికయ్యారని వీరికి 2.5 ప్యాకేజీ ఆ కంపెనీ ఇస్తుందని ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ తరునేంద్ర శేఖర్, ప్రిన్సిపల్ చంద్రశేఖర్ రెడ్డి, ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి, డైరెక్టర్ సుబ్బారాయుడు, అధ్యాపక అధ్యాపకేతర బృందం వీరిని అభినందించారు.



## స్వాతి నక్షత్రం పూజలు

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 29, ప్రభాతవార్త :



దేవదేవునిగా పేరు గాంచిన శ్రీ మహావిష్ణువు అవతారాలలో ప్రసిద్ధమైన లక్ష్మీ నరసింహ స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని వైఎంఆర్ కాలనీలోని అవధూత దత్తపీఠం వారి ఆధ్వర్యంలోని శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయ సముదాయంలోని ఉపాలయంలో వున్న శ్రీ సుదర్శన లక్ష్మీ నరసింహ స్వామి వారికి, పట్టణంలోని యర్రగుంట్ల బైపాస్ రోడ్డు లోని సినీ హబ్ సమీపంలో ఉన్న శ్రీ మహాలక్ష్మి సమేత నరసింహ స్వామి వారి ఆలయంలో, మండలంలోని నరసింహాపురం గ్రామంలో వున్న ప్రసిద్ధ లక్ష్మీనృసింహస్వామి వారి ఆలయంలో ఆలయ మూల విరాట్టు లకు ప్రాత:కాలం నుండి విశేష గోక్షీర, పంచామృత అభిషేకాలు, విశేష పుష్పాలంకరణ, అర్చనలు, పూజలు, మహా నివేదనం, మహా మంగళ హారతి వంటి కార్యక్రమాలు వైభవోపేతంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున స్వామి వారిని, అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. నరసింహాపురం గ్రామంలో భక్తులకు అన్న ప్రసాదం అందజేశారు.

## దాతలు దాతృత్వం - బద్దెపల్లె పాఠశాలకు మహార్ధశ

కురబలకోట, నవంబర్ 29 ప్రభాతవార్త :




దాతల సహాయసహకారాలతో బద్దెపల్లె ప్రాథమిక పాఠశాల రూపురేఖలు మారాయి. మండలంలోని ముదివేడు క్రాస్‌కు సమీపంలో ఈ పాఠశాల నుంది. ఈ పాఠశాలకు కడపక్రాస్ చిగిరేవాండ్లపల్లె, బద్దెపల్లె, దిన్నెమీదపల్లెకు చెందిన పిల్లలు విద్యను అభ్యసిస్తున్నారు. గత ప్రభుత్వ హాయాంలో పాఠశాల నాడు-నేడు పథకం కింద ఎన్నిక కాలేదు. ఈ పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు రామిశెట్టి గీతాంజలి, సహ ఉపాధ్యాయుడు వెంకటరమణలు ఎలాగైనా సరే అన్ని వసతులు ఏర్పాటు చేయాలని పట్టుదలతో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి చర్చించారు. ఈ క్రమంలో కడప క్రాస్‌కు చెందిన సదికూటివారపల్లెకు చెందిన శ్రీనివాసులు కుమారులు సద్దికూటి హరినాథ్, దామోదర్ వారి పిల్లలు దేవిశ్రీ, మహర్షిలు ఆ పాఠశాలలో చదువుతున్నారు. ఈ పాఠశాల స్థితిగతులను వారు అగతం చేసుకొని రూపు రేఖులు మార్చాలని దాతృత్వం వారిలో కలిగింది. తరగతి గది, వరండాలు రెండులక్షల ముప్పైవేల వ్యయంతో స్టైల్స్, పెయింట్స్, కరెంటుతో అభివృద్ధి చేశారు. ప్రధాన ఉపాధ్యాయురాలు గీతాంజలి సొంత నిధులతో రూ.18వేలు విలువ చేసే కంప్యూటర్, నేమ్‌బోర్డును ఏర్పాటు చేశారు. దీంతో పాఠశాలకు రూపురేఖలు మారి సర్వాంగ సుందరంగా వెలసింది. దాతలను, ఉపాధ్యాయులను ఎంఈఓ ద్వారకనాథ్, గ్రామస్థులు దుశ్శాలువలతో సన్మానించారు.

## పరిశీలనకు చివరి రోజు రేపు

కొండాపురం, నవంబరు 29, ప్రభాతవార్త ః

కొండాపురం సచివాలయం పరిధిలోని 21మంది, సచివాలయం2 పరిధిలోని ముగ్గురు విద్యార్థులు స్కాలర్‌సిప్, ఆర్టీఎఫ్, ఎంటీఎఫ్ వెరిఫికేషన్ పూర్తి చేసుకోవాల్సి ఉందని వెల్ఫేర్ మంజునాథరెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపే చివరి రోజు కావున విద్యార్థులు వెరిఫికేషన్ పూర్తి చేసుకోవాలన్నారు. సంబంధిత జాబితా సచివాలయంలో అందుబాటులో ఉందని తెలిపారు.

## రాష్ట్రంలో గాడితప్పిన మద్యం పాలసీ

వేంపల్లె, నవంబరు 29, ప్రభాతవార్త ః



రాష్ట్రంలో మద్యం పాలసీ గాడితప్పిందని ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. వేంపల్లెలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. మండలానికి 4మద్యం షాపులు, 40బెల్టుషాపులు అన్న చందంగా వ్యవస్థ తయారైందన్నారు. రాష్ట్రం హోమ్‌మినిస్టర్ నియోజకవర్గమైన పాయకరావుపేటలోని ఎస్.రాయవరం మండలం పేదసూదిఉరంలో గురువారం బెల్టుసాపు నిర్వహణకు దండోరి వేసి వేలంపాటల నిర్వహించారని, దాసరి రమణబాబు అనే వ్యక్తి రూ.2.01లక్షలకు దక్కించుకున్నట్లు వార్తలు వచ్చాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేకచోట్ల బెల్టుషాపులు ఉన్నాయని, వీటి వల్ల రాబోయే రోజుల్లో మద్యం ఏరులై ప్రవహిస్తుందన్నారు. వికసిత ఆంధ్రప్రదేశ్‌కు బదులు విధ్వంసక, వినాశకర ఆంధ్రప్రదేవ్ తయారవుతుందని ఆయన అన్నారు. డ్రగ్స్ కట్టడికి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమని తెలిపారు.

## రాయితీ డ్రిప్ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలి

పులివెందుల, నవంబరు 29, ప్రభాతవార్త ః



రాయితీ డ్రిప్ పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎంఐపీ పీడీ వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. పులివెందులలోని ఉద్యాన అధికారి కార్యాలయంలో రైతు సేవా కేంద్రం సహాయకులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ ఐదు ఎకరాల్లోపు భూమి ఉన్న రైతులకు 90శాతం, ఐదు నుండి 10ఎకరాల్లోపు భూమి ఉన్న రైతులకు 70శాతం రాయితీతో ప్రభుత్వం డ్రిప్ పరికరాలు అందిస్తోందన్నారు. అలాగే 55శాతం, 45శాతం రాయితీతో స్పింక్లర్లు కూడా ఇస్తోందన్నారు. ఆసక్తి గల రైతులు రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ప్రస్తుతం రబీ సీజన్ క్రాప్ ప్రారంభం అయినందున రైతులు సాగుచేసిన పంటల వివరాలను నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్‌రెడ్డి, ఉద్యాన అధికారి రాఘవేంద్రారెడ్డి, వ్యవసాయాధికారులు నాగలక్ష్మి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## రేపు శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

పులివెందుల రూరల్, నవంబరు 29, ప్రభాతవార్త ః

పులివెందులలోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు పరిపాలనాధికారి సుధాకర్ తెలిపారు. రాజా కళానిలయం చిన్నారులచే నృత్య ప్రదర్శనలు ఉంటాయన్నారు. సందర్శకులు హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## మూడు వాహనాలకు వేలంపాటలు

పులివెందుల రూరల్, నవంబరు 29, ప్రభాతవార్త ః



పులివెందులలోని ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్‌లోని జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి రవికుమార్ ఆధ్వర్యంలో మూడు ద్విచక్రవాహనాలకు శుక్రవారం వేలంపాటలు నిర్వహించారు. వేలంపాటల ద్వారా రూ.54070 ఆదాయం వచ్చిందని, అలాగే 18శాతం జీఎస్టీ నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

## డిసెంబరు 1 నుండి బిడాలమిట్ట ఉరుసు ప్రారంభం

వేంపల్లె, నవంబరు 29, ప్రభాతవార్త ః

వేంపల్లెలోని బిడాలమిట్టలో వెలసిన శ్రీశ్రీశ్రీ హజరత్ సయ్యద్ ఖ్వాజా దర్బార్ ఏ జిందేషా మదార్‌షావలి ఉరుసు మహోత్సవం డిసెంబరు 1వ తేదీ నుండి ప్రారంభం అవుతుందని నిర్వాహకులు తెలిపారు. 1న గంధం, 2న ఉరుసు, రాత్రి ఖవ్వాలీలచే పాటకచేరి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఆరుకార్లు రికవరీ

వేంపల్లె, నవంబరు 29, ప్రభాతవార్త ః



వేంపల్లెలో ఉన్న ఆరు కార్లను రికవరీ చేసి సంగారెడ్డి పోలీసులకు అప్పగించినట్లు వేంపల్లె పోలీసులు తెలిపారు. సంగారెడ్డికి చెందిన సతీష్ అనే వ్యక్తికి చెందిన కార్లను 2023లో మణిరాజ్ అనే వ్యక్తి బాడుగకు తీసుకుని తిరిగి ఇవ్వకుండా మోసం చేశారని పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆ కార్లు వేంపల్లెలో ఉన్నాయని సతీష్ పోలీసులకు తెలపడంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వేంపల్లెలో ఆరు కార్లను రికవరీ చేసి సంగారెడ్డి పోలీసులకు అప్పగించినట్లు చెప్పారు.

## ముఖ్యమంత్రిని కలిసిన తెలుగుయువత అధ్యక్షులు

మదనపల్లె, నవంబర్ 29 ప్రభాతవార్త :



ముఖ్యమంత్రితో ఉన్న చినబాబు

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును శుక్రవారం నారావాండ్లపల్లెలో రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర ఐటి, విద్యాశాఖామంత్రి నారాలోకేష్‌ను కలసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా మదనపల్లె నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చించి మదనపల్లె నియోజకవర్గానికి నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వాలని తెలుగుయువత అధ్యక్షులు వారికి విన్నవించారు. ఆయన వెంట రాజంపేట పార్లమెంటరీ టిడిపి ప్రధాన కార్యదర్శి దొరస్వామినాయుడు పాల్గొన్నారు.

## వెలుగు ప్రత్యేక పాఠశాలలో అన్నదానం

మదనపల్లె, నవంబర్ 29 ప్రభాతవార్త :



అన్నదానం చేస్తున్న దృశ్యం

పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్ట వద్ద ఉన్న వెలుగు ప్రత్యేక పాఠశాలలో శుక్రవారం సినీనటి సౌందర్య అభిమాని సౌమ్యచిన్న అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వెలుగు పాఠశాలలోని చిన్నారులకు, వృద్ధులకు అన్నదానం చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలుగు స్కూల్‌లో యాజమాన్యం చేస్తున్న సేవలు అమోఘమన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి, కన్వీనర్ బాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనాకుమారి, సోషల్‌వర్కర్ గీత, సిబ్బంది పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనం చోరీపై పోలీసులకు ఫిర్యాదు

ములకలచెరువు, నవంబర్ 29 ప్రభాతవార్త :

తన ద్విచక్రవాహనం చోరీపై పోలీస్‌స్టేషన్‌లో బాధితుడు శుక్రవారం ఫిర్యాదు చేశాడు. ఇందుకుసంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కర్నాటక రాష్ట్రం చేలూరుకుచెందిన ఫకీర్‌సాబ్ సొంత పనినిమిత్తం ములకలచెరువుకు వచ్చి స్థానిక రైల్వేస్టేషన్‌లో తన ద్విచక్రవాహనాన్ని పార్కింగ్ చేసి వెళ్ళాడు. అనంతరం తన పని ముగించుకొని వచ్చి చూసేసరికి వాహనాన్ని దొంగలించినట్లు తెలుసుకొన్నాడు. ఫిర్యాదు అందుకొన్న పోలీసులు అన్ని కోణాల్లో విచారిస్తామని బాధితునికి తెలిపారు.

## మలేరియా డెంగ్యూ జ్వరాలపై జాగ్రత్తలు పాటించండి

ములకలచెరువు, నవంబర్ 29 ప్రభాతవార్త :



తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యం

ములకలచెరువు గ్రామ పంచాయితీ-2 రాగిమానిపల్లెలో శుక్రవారం తంబళ్ళపల్లె మలేరియా అధికారి శ్రీనివాసులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు మలేరియా, డెంగ్యూ జ్వరాలు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. నీటితొట్టెలో, మురికినీరు నిల్వ ఉన్నచోట అబేట్ పిచికారి చేయించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. వెక్టర్ కంట్రోల్‌యాప్ ప్రతిరోజు అప్లే చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట ఏఎన్ఎం ఉష, ఆశా వర్కర్ సల్మా, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ

రామసముద్రం, నవంబర్ 29 ప్రభాతవార్త :



తనిఖీ నిర్వహిస్తున్న ఎస్ఐ

రామసముద్రం మండల ఎంపిడిఓ కార్యాలయం నుండి దిగువ పెట్రోల్ బంకు వరకు ఎస్ఐ వెంకటసుబ్బయ్య శుక్రవారం వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. రోడ్డుకు అడ్డంగా ఉన్న వాహనాలకు జరిమానా విధించారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని వాహనాలు నడిపి పట్టుబడితే తల్లిదండ్రులు లేదా వాహన యజమానిపై కేసులు నమోనదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్ఐ తెలిపారు. వాహనాలు తనిఖీల్లో పాల్గొన్న ఎస్ఐ వెంకటసుబ్బయ్య, హెడ్‌కానిస్టేబుల్ గంగిరెడ్డి, కిరణ్‌యాదవ్‌లు పాల్గొన్నారు.

## తల్లి కడుకులపై మూకుమ్మడి దాడి

మదనపల్లె, నవంబర్ 29 ప్రభాతవార్త :



చికిత్సలు పొందుతున్న దృశ్యం

పాతకక్షలు మనసులో ఉంచుకొని ప్రత్యర్థులు తల్లి కుమారిడిపై యూకుమ్మడిగా దాడి చేసిన ఘటన శుక్రవారం నిమ్మనపల్లె మండలంలో జరిగింది. తవళం గ్రామం, కొండసానివారిపల్లెకు చెందిన మంగమ్మ(86) అమె కుమారుడు హరినాథ్(33) ఇంటి ముందు పశువులను కట్టేస్తుండగా పొరుగింటికి చెందిన చంద్రయ్య అతని భార్య కుటుంబీకులు ఒక్కసారిగా దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. బాధితులను 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించగా చికిత్సలు పొందుతున్నారు.

## నేడే ఫించన్లు పండుగ

మదనపల్లె, నవంబర్ 29 ప్రభాతవార్త :

డిసెంబర్ మొదటితారీకు ఆదివారం కావడంతో ప్రభుత్వ ఉద్యోగులకు సౌకర్యార్థం ఫించన్ దారులకు ఇబ్బంది లేకుండా నవంబర్ 30న ప్రభుత్వం ఎన్‌టిఆర్ భరోసా ఫించన్లు పంపిణీకి పూనుకోవడం శుభదాయకం. ఇందులో బాగంగానే శుక్రవారం గ్రామ కార్యదర్శులకు సచివాలయ సిబ్బందికి నగదు పంపిణీ చేసినట్లు ఎంపిడిఓ పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. నిమ్మనపల్లె మండలంలోని పది గ్రామ పంచాయితీల్లో 5063మందికి వివివిధ రకాల ఫించన్ల కింద రూ.2.25కోట్లు నగదు అందజేశామని శనివారం ఉదయం లబ్ధిదారుల ఇంటివద్దనే వందశాతం పంపిణీకి శ్రీకారం చుట్టామని ఆయన తెలిపారు.

## సైబర్ సెక్యూరిటిపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

కురబలకోట, నవంబర్ 29 ప్రభాతవార్త :

సైబర్ సెక్యూరిటిపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని ఫోర్‌కార్బస్ వ్యవస్థాపకులు సిఈఓ కుప్పం జోహరి అన్నారు. శుక్రవారం మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో లైవ్ యాకింగ్ ఇన్ యాక్షన్ సైబర్ బెదిరింపులు, వాస్తవ ప్రపంచ దోపిడీలపై విద్యార్థులకు ఆయన అతిథి ఉపన్యాసం నిర్వహించారు. ప్రస్తుతం డిజిటల్ పరివర్తన ఆదిపత్యంలో సైబర్ భద్రత ఎంతో ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరి డేటా ఉల్లంఘనలపై కార్పోరేట్ సంస్థలకు సైబర్ బెదిరింపులు అధికమయ్యాయని తెలిపారు. పిస్సింగ్ దాడులు, మాలేవేర్ వైరస్‌లు, హిందీ మిడిల్‌అటాక్స్ వంటి సాధారణ సైబర్ బెదిరింపులుగా పరిగణింపవచ్చున్నారు. వీటిపై విద్యార్థులు రోజు రోజుకు అగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్తీక్‌రామ్, డాక్టర్ కుమార్, డాక్టర్ గంగాదేవీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఐటిఐ కళాశాలకు పక్కా భవనం నిర్మించాలి




పీలేరు నవంబర్ 29 ప్రభాతవార్త ః

పీలేరులోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలకు పక్కా భవనాన్ని నిర్మించాలని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమృత్ తేజ, డిబిఎస్ఎఫ్ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు భాను ప్రకాష్, ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షులు సాయి సంపత్ కుమార్ తెలిపారు. శుక్రవారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రధాన ద్వారం ముందు విద్యార్థులతో వారు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో పీలేరు నియోజకవర్గంలో అనేక ప్రభుత్వ విద్యా సంస్థలు ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో పీలేరులో ఏర్పాటైన ప్రభుత్వ ఐటిఐ కళాశాల కూడా ఒకటని ఉన్నారు. ప్రభుత్వ ఐటిఐ కళాశాల విద్యార్థులకు పక్కా భవనం లేక అనేక సమస్యలు ఎదుర్కొంటున్నట్లు వారు చెప్పారు. స్థానిక ప్రభుత్వ ఐటిఐ కళాశాలకు భూమి కూడా సిద్ధంగా ఉందని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా దాదాపు రూ.5 కోట్లు పక్కా భవన నిర్మాణానికి నిధులు కేటాయించిందని, తదుపరి ఏ కారణం చేతనో ఆ నిధులు రద్దయ్యాయని తెలిపారు. ప్రస్తుత పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపి ప్రభుత్వ ఐటిఐ కళాశాల పక్కా భవన నిర్మాణానికి నిధులు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా నియోజకవర్గంలో అనేక విద్యాసంస్థలకు పక్కా భవనాలు లేక అద్దె భవనాల్లో నిర్వహించాల్సి వస్తోందని, వాటికి కూడా పక్కా భవనాలు నిర్మించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వరి పంట దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలి



చెన్నూరు, నవంబర్, 29 (ప్రభాతవార్త)

చెన్నూరు మండలంలో వివిధ గ్రామాల్లో రైతులు సాగుచేసిన వరి పంట అకాల వర్షాలు కారణంగా పంట దెబ్బతిన్నదని వెంటనే రైతులను ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు మాదినేని రామసుబ్బయ్య మండల అధ్యక్షుడు గాడి భాస్కర్ డిమాండ్ చేశారు. శుక్రవారం చెన్నూరు మండలం చిన్న మాచు పల్లి గ్రామంలో రైతులు సాగు చేసిన వరి ధాన్యాన్ని పరిశీలించారు. బిజెపి నాయకులు భాస్కర్ ఆధ్వర్యంలో వరి పంట నష్టాన్ని మండల వ్యవసాయ అధికారి శ్రీదేవి గారికి వివరించడం జరిగింది. అకాల వర్షాలతో చుట్టుపక్కల గ్రామాలలో సుమారు 800 ఎకరాలలో వరి పంట నష్టం జరిగిందని వారు తెలిపారు. రైతులు.కౌలు రైతులకు కనీసం పెట్టిన పెట్టుబడులు కూడా రాక ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు తగిన నష్టపరిహారాన్ని అందించాలని బీజేపీ సీనియర్ నాయకులు మాదినేని రామసుబ్బయ్య, గాడి భాస్కర్, రైతులు పుత్త నాగమణి రెడ్డి, జగన్, బూసి వెంకటసుబ్బయ్య, నిత్య పూజ, రైతులు కౌలు రైతులు వ్యవసాయ అధికారికి వివరించడం జరిగింది.

## నాకు పించన్ ఇప్పించండి మహా ప్రభో

సుండుపల్లి, నవంబర్29, ప్రభాతవార్త:



గత ప్రభుత్వంలో తనకు వికలాంగుల పింఛన్ రాలేదని ప్రస్తుత ప్రభుత్వంలోనైనా తనకు వికలాంగుల పింఛన్ ఇచ్చి పుణ్యం కట్టుకోండి అంటూ మండలంలోని పొలిమేర పల్లె పంచాయతీ పెద్దపల్లి కు చెందిన గంటల సిద్దయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు గతంలో పెరాలసిస్ వచ్చి ఒక కాలు ఒక చెయ్యి పూర్తిగా పనిచేయడం లేదని అందులోను 54 సంవత్సరాలు వయసు కూడా దాటిందని పింఛన్ ఇచ్చి తనకు ఆర్థిక సహాయం అందించాలని ఆయన ప్రభాతవార్త ముందు వాపోయాడు. గత ప్రభుత్వంలో పింఛన్ రావాలంటే ఎన్నో క్వారీలు వేసి పింఛన్ మంజూరు చేసే విధానం ఉండేది కాగా ప్రస్తుతం కూడా అదే క్వారీలో ఉన్నాయని తెలుస్తోంది. ప్రస్తుత ప్రభుత్వంలోనైనా ఇలాంటి వారికి చేయూతను అందించి ప్రజలను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## నేడు అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

చెన్నూరు, నవంబర్,29 (ప్రభాతవార్త)



చెన్నూరు మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో శనివారం అయ్యప్ప స్వామి గ్రామోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు గురు స్వామి ఆవుల నాగ మల్లారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 5:00 గంటలకు గణపతి పూజ, 6:30 నిమిషాలకు స్వామివారికి అభిషేకం 9:00 గంటలకు పడిపూజ, లక్షార్చన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు, మధ్యాహ్నం 3 గంటలకు అయ్యప్ప స్వామి బ్రహ్మోత్సవం ప్రారంభమవుతుందన్నారు, కావున కన్నెస్వాములు, అయ్యప్ప స్వాములు, గురుస్వాములు మరియు జ్యోతులు పట్టు మహిళలు గ్రామంలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా ఆయన కోరారు. ఈ గ్రామోత్సవంలో భాగంగా రామ బృందం వారిచే నాదస్వరం, కొట్టాయం హరి రామ బృందం చే కేరళ వాయిద్యం, నరసరావుపేట నటరాజ బృందం చే కనక తప్పట్లు, వీరభద్రయ్య బృందం చే కాంతార ప్రోగ్రాం,తిరుమలయ్య బృందం చే చెక్కభజన మరియు కోలాటం, తెనాలి వారిచే బాణసంచా కార్యక్రమం మరియు దేవతామూర్తుల వేషధారణలు తదితర కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, కావున భక్తుల విరివిగా పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## లక్ష టిడిపి సభ్యత్వాలు పూర్తి

సుండుపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త:



లక్ష సభ్యత్వాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల టీడీపీ నాయకులు శుక్రవారం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు లక్ష సభ్యత్వాల లక్ష్యంగా పెట్టుకుని వాటి సాధన కోసం అనుక్షణం కష్టపడిన రాజంపేట ఇన్చార్జ్ సుగువాసి బాలసుబ్రమణ్యంకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు నెలకొల్పడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు అందరూ కలసి పట్టణంలోని కార్యాలయం వద్ద కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియచేసుకున్నారు. ఈ కార్యక్రములో రాజంపేట పార్లమెంటరీ వాణిజ్య విభాగ అధికారప్రతినిధి దామోదర్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ లేనివిదంగా లక్ష పై చిలుకు సభ్యత్వాలు నమోదు చేయడం జరిగిందని కొనియాడారు. మండల టీడీపీ నాయకుడు శివరామిరెడ్డి మాట్లాడుతూ ఇంకా అందరు కలిసి కట్టుగా పని చేసి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.మనలో మనకు మనస్పర్తలు లేకుండా పని చేసి పార్టీకి మంచి పేరు తీసుకురావలని లక్ష సభ్యత్వాలు చేసిన సందర్భంగా పండగ వాతావరణం నెలకొందని గిరిజన సమాఖ్య ఉపాధ్యక్షుడు ఆనంద్ నాయక్ అన్నారు.

పెద్దినేనికాల్వ మాజీ సర్పంచ్ రాజగోపాల్ మాట్లాడుతూ మనం సుగావాసీ బాలసుబ్రమణ్యం నాయకత్వం లో లక్ష దాట గాలిగమని సమిష్టి గా పార్టీని ముందుకు తీసుకు పోలాన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు రాజమ్మ, మడితాడు బాషా, కంచన రెడ్డెయ్య,కుళ్లాయప్ప, వెంకటనారాయణ మధు రెడ్డి కంచన రెడ్డయ్య ,నాగసుబ్బయ్య,మేకల బాషా, ఫయాజ్ మిగతా టీడీపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

బద్వేలు అర్బన్ నవంబర్ 29 ప్రభాతవార్త :

బద్వేల్ మహబూబ్ నగర్ వీధిలో ఉన్న ఉర్దూ హై స్కూల్ నందు ఆవాజ్ కమిటీ 23వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు, నోట్ బుక్స్, పండ్లు పంచడం జరిగింది. ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా అధ్యక్షులు పి.చాంద్ భాషా, బద్వేల్ పట్టణ ఆవాజ్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.అబ్దుల్ సత్తార్, ఎస్.అన్వర్ భాష, ఉత్తమ ఉపాధ్యాయ రాష్ట్రపతి అవార్డు గ్రహీత ఎస్.మహబూబ్ సాహెబ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముస్లిం డెవలప్మెంట్ ఫోరం, ఆవాజ్ కమిటీ స్థాపించి నేటికీ 23 సంవత్సరాలు అయింది ఆవాజ్ కమిటీ అభివృద్ధి, భద్రత, లౌకికవాదం, అనే నినాదంతో ముస్లిం మైనార్టీల హక్కుల కోసం, రాజకీయ చైతన్యం కోసం, కులము మతము, అనే భేదం లేకుండా ప్రజల హక్కుల కోసం నిరంతరం పనిచేస్తుందన్నారు. నేటి కాలంలో కొంతమంది విద్యార్థులు చెడు వ్యాసనాలకు లోనై తమ భవిష్యత్తును తమ చేతులారా నాశనం చేసుకుంటున్నారు. ఇప్పటికైనా విద్యార్థులు చెడు అలవాట్లను వదిలిపెట్టి



ఉన్నత విద్య అభ్యసించి ఉన్నత శిఖరాలకు వెళ్లి తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు తీసుకుని వారు కోరారు, గత 23 సంవత్సరాల నుండి ఆవాజ్ కమిటీకి ఆర్థికంగా హార్దికంగా సహకరించిన ప్రజలందరికీ ధన్యవాదములు తెలిపారు ,ఈ కార్యక్రమంలో ఆవాజ్ నాయకులు ఎస్.మస్తాన్, ఎస్.ఖాజా గౌస్, కేబి రసూల్,డి.మోలాలి ఎస్,నాగూర్,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి : తహసిల్దార్ భీమేశ్వరరావు

పీలేరు నవంబర్ 29 ప్రభాతవార్త :

పౌర సమాజం రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులు చట్టాల పట్ల అ వగాహన కలిగి ఉండాలని పీలేరు తహసీల్దార్ యం. భీమేశ్వరరావు అన్నారు ఆయన శుక్రవారం పీలేరు పట్టణం లక్ష్మీపురంలో నిర్వహించిన పౌర హక్కుల దినం కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ సమావేశం గ్రామాల్లోఎస్సీ, ఎస్టీ పట్ల వివక్ష అసమానతలు కులం పేరుతో దూషణలు కొనసాగుతున్నట్లతే వాటిని రూపుమాపుటకు చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు ప్రతినెలా ఒక గ్రామంలో ఎస్సీ, ఎస్టీ అవాసాల్లో ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు ఎస్.ఐ.లోకేష్ మాట్లాడుతూ ఈ పౌర హక్కుల దినం కార్యక్రమం ద్వారా గ్రామాలకె అధికారులు వచ్చి ఎస్సీ, ఎస్టీ గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడం వల్ల సమావేశాల్లో వచ్చిన ఫిర్యాదులను సత్వర పరిష్కారానికి అవకాశం ఉంటుందని అన్నారు. మండల ఎస్సీ, ఎస్టీ పర్యవేక్షణ మరియు సాధికారత కమిటీ సభ్యులు మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్,ఎం ఎస్ పి పీలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ గండికోట వెంకటేష్ మాల మహానాడు నాయకులు జెట్టి మల్లికార్జున, నగరిమడుగు సుభాస్ లు మాట్లాడుతూ ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అతి గొప్ప వరం పౌరు హక్కులని వాటిని కాపాడి ప్రతి పౌరుడికి న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రతి ప్రభుత్వ అధికారి సిబ్బందిపై ఉందని అన్నారు న్యాయం ధర్మం స్వేచ్ఛ అవకాశాలు అభ్యున్నతి అనేది కేవలం కొంతమందికి కొన్ని వర్గాల వారికి వర్తించకుండా సమాజంలో ఉండే ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు కల్పించేలా పౌర హక్కులు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలు విషయాలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు తమ కాలనీల్లో మురుగునీటి కాలువలు నిర్మిం



చాలని, చౌక దుకాణం ఏర్పాటు చేయాలని, అంగన్వాడి పాఠశాలకు స్థలాన్ని కేటాయించాలని, స్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించాలని ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో పీలేరు తాసిల్దార్ తో పాటు డి. టి.సుబ్రమణ్యం, ఎంఈఓ లు లోకేశ్వర్ రెడ్డి, పద్మావతి, ఎస్సై లోకేశ్వర్, సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్, ఈ.ఓ.ఆర్.డి. లతీఫ్ ఖాన్. పంచాయతీ కార్యదర్శి, వై.గురుమోహన్,వి.ఆర్.ఓ. గఫూర్ సాహెబ్,ఐసిడిఎస్, విద్యుత్ శాఖ,వెలుగు అధికారులు, మరియు మాలమహానాడు మండల యూత్ ప్రెసిడెంట్ జెట్టి దుర్గా ప్రసాద్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాజంపేటలో టిడిపి కార్యకర్తల కృషితోనే

రాజంపేట అర్బన్, నవంబర్ 29 ప్రభాతవార్త

రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గంలోను, రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోను, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కృషితోనే సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే రాజంపేట ప్రథమ స్థానంలో నిలిచిందని పార్టీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు వెల్లడించారు. రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిన సందర్భంగా శుక్రవారం స్థానిక ఆర్ఎస్ రోడ్డులోని పార్లమెంటు పార్టీ కార్యాలయంలో విజయోత్సవ సంబరాలను పార్టీ నాయకులతో కలిసి నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జగన్ రాజు మాట్లాడుతూ వర్గాలకు అతీతంగా ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని వివరించారు.సభ్యత్వ నమోదులో ప్రథమ స్థానం నిలిచినందుకు గర్వకారణంగా ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో కార్యకర్తలు నాయకులు పనిచేస్తే బలీయమైన శక్తిగా పార్టీ మారుతుందన్నారు. ప్రతి టిడిపి కుటుంబ సభ్యుని చొరవతో,కృషితో రాష్ట్రంలోనే రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గానికి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి స్థానం అందించి రాజంపేటను రాష్ట్రంలో ఒక గౌరవంగా నిలబెట్టారని అందుకు ప్రతి ఒక్క కార్యకర్తకు రుణపడి ఉంటానని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు,టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్,పార్లమెంట్ అధికార ప్రతినిధి అమ్మినేని విజయ్, కమ్మ సంఘం జిల్లా అధ్యక్షులు శివ నారాయణ చౌదరి,పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు అనసూయదేవి,



టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్,మండల కమిటీ అధ్యక్షులు శనివారపు మోహన్‌రెడ్డి, భానుగోపాల్ రాజు, జంగం శెట్టి సుబ్బయ్య, క్లస్టర్ ఇంచార్జ్ దశరథ నాయుడు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ టెక్స్ మో మల్లికార్జున నాయుడు,సీనియర్ నాయకులు వెంకటయ్య నాయుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి అబుబకర్,కొల్లి రెడ్డయ్య, సర్పంచ్ నాగార్జున ఆచారి, మాజీ జెడ్పిటిసి చలమయ్య యాదవ్, పట్టణ యువ నాయకులు తేజాల ఆనంద్, మల్లెల సురేంద్ర యాదవ్, వై.శ్రీధర్ రెడ్డి, నాగ సుబ్బయ్య నాయుడు, వీరబల్లా మహిళా అధ్యక్షురాలు నాగ సుబ్బమ్మ,ప్రధాన కార్యదర్శి సురేంద్ర, మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు నాయుడు,సుండుపల్లె శివరామనాయుడు, ఒంటిమిట్ట శివారెడ్డి,హరినాథ్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే క్రిమినల్ చర్యలు

### ప్రతి పేదవాడికి సొంత ఇళ్ళు నిర్మాణమే లక్ష్యం

### ఎమ్మెల్యే షాజహాన్‌బాషా



మదనపల్లె, నవంబర్ 29 ప్రభాతవార్త :

ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం చేస్తే పీడియాక్టుతో పాటు క్రిమినల్ చర్యలు తప్పవని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శుక్రవారం రూరల్ మండలంలోని కోళ్ళబైలు గ్రామ పంచాయితీ బయ్యారెడ్డికాలనీ జామచెట్టు ప్రాంతంలో ప్రభుత్వ స్థలాన్ని రెవెన్యూ, హౌసింగ్, మండల పరిషత్ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకర్లతో మాట్లాడుతూ ఇక్కడ ఉన్న ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని అర్హులైన పేదలకు ఇంటిపట్టాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా నియోజకవర్గంలో వెయ్యిమందికి ఇంటిపట్టాలు ఇచ్చేందుకు సిద్దం చేస్తున్నామన్నారు. ప్రభుత్వ భూములు ప్రభుత్వం దగ్గరైనా, పేదల దగ్గర అయిన ఉండాలే కాని బడానాయకులు కబ్జాచేస్తే సహించేది లేదన్నారు. ఇళ్ళు లేని ప్రతి పేదవానికి ఇండ్లు మంజూరు చేయిస్తామన్నారు. ఐసిడిఎస్ కార్యాలయం వద్ద మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. పిరమిడ్ ధ్యానమందిరానికి భూమి కేటాయించడంపై ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ప్రశాంతనగర్‌లో సిసిరోడ్డు నిర్మాణానికి, శ్రీక్రిష్ణ కళ్యాణ మండపం వద్ద కల్వర్టు నిర్మాణానికి భూమిపూజచేశారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ మనూజారెడ్డి, కమీషనర్ ప్రమీల, హౌసింగ్ డిఈ రమేష్, ఏఈ దీనదయాల్‌రాజు, ఎంపిడిఓ తాజ్‌మస్రూర్, టిడిపి రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్.మస్తాన్, కౌన్సిలర్ గాంధీ, నాయకులు గంగారపు గౌతం, చిన్ని, బాబునాయుడు, నాగూర్‌వల్లి, జేసిబి వేణు, నవీన్‌చౌదరి, హరి తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితురాలిని ఆదుకోవాలని వేడుకోలు

రామసముద్రం, నవంబర్ 29 ప్రభాతవార్త :

రామసముద్రం మండలంలోని చెంబకూరు పంచాయితీ కొత్తపేటవీధిలో నివాసం ఉంటే పర్వానబేగం కిడ్నివ్యాధితో బాధపడుతోంది. చెంబకూరు పంచాయితీ కొత్తపేటవీధిలో న్న సయ్యద్‌రిజ్వాన్, ఫర్వానబేగంలు భార్యభర్తలు. భర్త దినసరి కూలి చేసిన జీవనం పొందేవారు. రెక్కాడితేకాని, డొక్కాడని పరిస్థితి వీరి కుటుంబం. అయితే గత రెండు సంవత్సరాలుగా భార్య ఫర్వానబేగం కిడ్ని వ్యాధితో భాదపడుతోందని తన సంపాదన మందులకే సరిపోతోందని ఆవేదన చెందాడు. ఇటీవల నా భార్య మంచానపడిందని దీంతో దిక్కుతోచని పరిస్థితిలో పెద్దాసుపత్రికి వెళ్ళి చూపించుకునే స్థోమత లేక ఎవరైనా దాతలు సహకరించాలని వేడుకొంటున్నాడు.



మంచాన పడిన పర్వానబేగం

## విద్యార్థులు సమాజం పట్ల బాధ్యతతో ఉండాలి

చిట్వేలి, నవంబర్ 29,ప్రభాతవార్త:




భవిష్యత్తును రూపొందించే విద్యార్థులు సమాజానికి కట్టుబడి బాధ్యతతో వ్యవహరించాలని మండల విద్యాశాఖ అధికారి ఈశ్వరయ్య అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీ సాయి వికాస్ పాఠశాలలో వివిధ పోటీ పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. విలువలతో కూడిన విద్యను అభ్యసించి, నిబద్ధతతో సమాజ మార్పునకు ప్రతి విద్యార్థి దోహదపడాలని సూచించారు. విద్యార్థి ప్రవర్తన పై తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరి అన్నారు. పాఠశాల కరస్పాండెంట్ తిరుమల రెడ్డయ్య మాట్లాడుతూ గెలుపే లక్ష్యంగా విద్యార్థులు అన్ని పోటీ పరీక్షల్లో పాల్గొనాలని, నెగ్గడానికి భగీరథ ప్రయత్నం చేయాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అమ్మవారిశాలలో వైభవంగా కార్తీక దీపోత్సవం



బద్వేలు అర్బన్, నవంబర్29 (ప్రభాతవార్త):

కార్తీకమాసం పురస్కరించుకుని శుక్రవారం శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి తెల్లవారుజామునుంచే వివిద రకాల ప్రత్యేకపూజలను నిర్వహించారు. సాయంత్రం ఆర్యవైశ్య వర్తక సంఘం సభ్యులు కేవి.సుబ్బారావు, సెక్రటరీ కొలిశెట్టి నాగరాజ, మహిళా మండలి అధ్యక్షురాలు దేవతిలలిత, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, మాజీ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి పలువురు ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండువగ నిర్వహించారు. పలువురు మహిళలు భక్తి, శ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని కాయకర్పూరం సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు విచ్చేసిన పలువురు భక్తులకు ప్రత్యేక తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడిశెట్టి శేఖర్,మునగా పద్మనాభయ్య, కొలిశెట్టి సబ్బారావు, బచ్చు సుబ్బారావు,జూటూరు పద్మ,కళ్యాణి, తులసిదేవి,పేర్ల కళ్యాణి, రాధ, బచ్చు తాయారమ్మ, నాగలక్ష్మి, కొప్పరపు లత, దర్శి నాగలక్ష్మి, వెంకటసుబ్బమ్మ, బచ్చుసురేష్‌బాబు, చీదళ్ల వెంకటసుబ్బయ్య, పలువురు పాల్గొన్నారు.



### విభిన్న ప్రతిభావవంతుల

## సమస్యల పరిష్కారానికి చర్యలు




రామాపురం, నవంబర్ 29, ప్రభాతవార్త

విభిన్న ప్రతిభావంతుల సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రామాపురం మండల పరిధిలోని బిట్స్ ఇంజనీరింగ్ కళాశాల వద్ద రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై.వీరారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీను, కడప జిల్లా విభిన్న ప్రతిభావంతుల ఉపాధ్యక్షుడు దామోదర్‌రెడ్డి తమ సమస్యల పరిష్కారానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల సమస్యలన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని మంత్రి వారికి తెలిపారు బిట్స్ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రుద్రాభిషేకం



వాల్మీకిపురం, నవంబర్ 28 ప్రభాతవార్త:

పట్టణంలోని కోనేటివీధిలో వెలసిన శ్రీ లక్ష్మీకామేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం 22వ వార్షికోత్సవం సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి మహాగణపతి పూజ, స్వస్తి పుణ్యాహవచనము, పంచామృతాభిషేకం, సుగంధ హరిద్రపుష్ప ఏకాదశ వార రుద్రాభిషేకములు నిర్వహించారు. అలాగే ఆలయంలోని మహాగణపతి, సుబ్రహ్మణేశ్వరస్వామి, ఆంజనేయస్వామి, కాలభైరవస్వామిలకు మూలమంత్ర హోమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గోనవరపు శీనాస్వామి, భక్తులు పాల్గొన్నారు.

## గౌతమి మహిళా కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

ప్రొద్దుటూరు అర్బన్ నవంబర్ 28, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మండల పరిధిలోని గౌతమి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న ఆరు మంది విద్యార్థినిలు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రామసుబ్బమ్మ తెలిపారు. హైదరాబాదుకు చెందిన జెన్ ట్రీ టెక్నాలజీస్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో ఇసిఇ విభాగం విద్యార్థినిలు గంగోత్రి, శృతి మరియు సియస్ఇ విభాగం విద్యార్థినీలు భావన, అయేష పర్వీన్, వైష్ణవి, సన ప్రతిభ చూపి ఉద్యోగాలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి 4 లక్షల ప్యాకేజి ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యార్థినిలను కళాశాల కరస్పాండెంట్ బాబమ్మ, డైరెక్టర్లు నాగూరు, రవీంద్రారెడ్డి, కో డైరెక్టర్ శైలూష, కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ డి సురేంద్ర వివిధ విభాగ అధిపతులు మరియు అధ్యాపకులు అభినందించారు.



## నిరాశ్రయులకు దుప్పట్లు, చాపలు పంపిణీ



బద్వేలు అర్బన్ నవంబర్ 29 ప్రభాతవార్త :

బద్వేల్ పట్టణంలోని ఆనంద నిలయం నిరాశ్రయుల ఆశ్రయము నందు శుక్రవారం ఉదయం గోవా వాస్తవ్యులు రిటైర్డ్ సీఐ ఊటుకూరి బాలస్వామి పద్మావతి ఆధ్వర్యంలో దుప్పట్లు చాపలు పండ్లు పలహారములు పంచిపెట్టడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌరవం మున్సిపల్ కమిషనర్ శ్రీవాక మల్ల వెంకటనరసింహారెడ్డి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి, బద్వేలు సబ్ జైలు సూపరెండెంట్ అయినటువంటి శ్రీ హరి హాజరై ఆశ్రయంలో ఉన్నటువంటి వృద్ధులతో పేరుపేరునా పలకరించి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు . వారికవసరమైనటువంటి సహాయ సహకారాలు దాతలు అందించాలని బద్వేల్ మున్సిపల్ కమిషనర్ వాకమల్ల వెంకట నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. ఆనంద నిలయంలో నిరాశ్రయులైన వృద్ధులు అనాధలు కాదు వారు పెద్దవారు అని హితవు పలికారు. ఆశ్రయంలో ఉచిత సేవలు వైద్యము, మంచి భోజనము వసతి ఉన్నాయని, వారు తెలిపారు.బద్వేలు పట్టణ పోలీసులతో కలిసి ఆశ్రయం చుట్టూ ఉన్నటువంటి పిచ్చి మొక్కలను తొలగించి దారి పొడవునా కరెంటును సప్లై చేయడం జరిగిందన్నారు. బాదిరెడ్డి వెంకట్రాం రెడ్డి మాట్లాడుతూ ప్రతి శనివారం మధ్యాహ్నం ఆశ్రయంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆశ్రయానికి అవసరమైనటువంటి ఆటోకు తమ వంతు సహాయ సహకారంగా 50 వేల రూపాయలను దానముగా అందిస్తామని ధారాళంగా వారు ప్రకటించారు .బద్వేల్ సబ్జైల్ సూపరెంట్ శ్రీహరి గారు మాట్లాడుతూ నిరాశ్రయులైనటువంటి వృద్ధులను చేరదీయడం వారికి అవసరమైనటువంటి సేవలు చేయడం మంచి ఆహారం వైద్యం వసతి ఇక్కడ చాలా చక్కగా ఉన్నాయని మరింత మందికి సేవలు చేయాలంటే దాతలు ఇంకా ముందుకు రావాలని వారు తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. వల్లంకొండ రమణ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా అనేకమంది దాతల సహకారంతో నిరాశ్రయులైన వృద్ధులకు తమ వంతు సహాయ సహకారాలు అందించామని, రాబోయే రోజుల్లో కూడా మరింత సహాయం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవికుమార్, కిన్నెర మాణిక్యమ్మ నెల్లూరుజిల్లా, సీతారామపురం గ్రామస్తులు మంకెన పీటర్, మాణిక్యమ్మ పిడతల సువార్తమ్మ ఊటుకూరు విక్రమ్, కుమార్తె స్వాతి, ఊటుకూరి శౌరి, జోజమ్మ అరుణ్ కుమార్, నయోమి, సెలీనా మరియదళం సభ్యులు పాల్గొన్నారు.



## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

### రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి



చిన్నమండెం, నవంబర్ 29: ప్రభాతవార్త

చిన్నమండెం మండలం కొత్తపల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీలో శుక్రవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపనలు చేశారు, ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కొత్తపల్లి ఆర్అండ్ఆర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేసి ఈ కాలనీని మురికి నీటి రహిత కాలనీగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో ఆర్ అండ్ ఆర్ కాలనీలో ప్రతి వీధికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిమెంట్ రోడ్లు, వీధి దీపాలు ఏర్పాటు చేసి ఈ కాలనీని సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీవల్ల దోమలను పూర్తిగా నివారించవచ్చునని దీంతో ప్రజలకు మలేరియా, డెంగు వంటి వ్యాధులు సోకవన్నారు. రాయచోటి నియోజకవర్గంలోని రాయచోటి, సంబేపల్లి, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, చిన్నమండెం ఈ ఆరు మండలాలలోని ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు.

## ఆర్ఓ ప్లాంట్‌ను ప్రారంభించిన మంత్రి



చిన్నమండెం, నవంబర్ 29 ప్రభాతవార్త

చిన్నమండెం గ్రామపంచాయతీలో శుక్రవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆర్ఓ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛమైన శుద్ధి జలాలు అందించాలని ఉద్దేశంతో చిన్నమండెం గ్రామపంచాయతీలో ఆర్వో ప్లాంట్ ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారికి చిన్నమండెం గ్రామ ప్రజలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు ఈ పంట తప్పనిసరిగా నమోదు చేయాలి



లక్కిరెడ్డిపల్లి నవంబర్ 29, ప్రభాతవార్త

రబీలో సాగు చేసే ప్రతి రైతు ఈ పంట కచ్చితంగా నమోదు చేయాలని జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు ముఖ్య చంద్ర నాయక్ పేర్కొన్నారు శుక్రవారం స్థానిక ఎంపీడీవో సభా భవనంలో జిల్లా వరదల కేంద్ర వారు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం లక్కిరెడ్డిపల్లి వీరబల్లి రామాపురం గాలివీడు మండలానికి సంబంధించిన వ్యవసాయ సిబ్బందికి నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రబీ సీజన్లో పంటలు సాగు చేసిన ప్రతి రైతు ఇక వివరాలు పంట యాప్ నందు నమోదు చేయాలన్నారు వరీ వేరుశనగ టమోటా పంటలు సంబంధించి పంట బీమా పథకం పై వ్యవసాయ సిబ్బంది రైతులకు అవగాహన కల్పించాలన్నారు రబీలో పంటలు సాగు చేసే రైతులకు మేలైన యాజమాన్య పద్ధతులు గురించి తెలియజేయగలరు ఈ కార్యక్రమంలో ఏడిఏ జయరాన్ని ఏవోలు నాగమణి స్వాతి సుచిత్ర, నాగరాజ్. రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## రాయచోటి ఇస్తిమా ఏర్పాట్లను పరిశీలన



రాయచోటి, నవంబరు 29, ప్రభాతవార్త:

డిసెంబరు 7, 8 తేదీల్లో రాయచోటి పట్టణంలో జరగనున్న ఇస్తిమా కార్యక్రమానికి ముస్లిం సోదరులు చేస్తున్న ఏర్పాట్లను శుక్రవారం మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషా, కౌన్సిలర్లు, మైనార్టీ నాయకులతో కలిసి వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి పరిశీలించారు. ఇస్తిమా నిర్వహణ ఏర్పాట్లపై మత గురువులతో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ రెండు రోజుల పాటు రాయచోటి పట్టణంలోని మదనపల్లె రహదారి మార్గంలోని గొర్లముదివీడు క్రాస్ సమీపంలో అత్యంత పవిత్రంగా భక్తి శ్రద్ధలతో జరిగే ఇస్తిమా కార్యక్రమానికి దాదాపు ఒకటిన్నర లక్షల మంది వచ్చేలా ఏర్పాట్లు చేస్తుండడం అభినందనీయం, హర్షణీయమన్నారు. దైవభక్తి, క్రమశిక్షణ, శ్రమతో ఏర్పాట్లు చేయడంతో పాటు ఆరోగ్య శిబిరాలు, ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు, కొరత లేకుండా సమన్వయంతో కార్యక్రమాలు చేస్తుండడం హర్షదాయకమన్నారు. ప్రపంచ మానవాళికి శాంతి కలగాలని ఇస్తిమాలో పాల్గొనే ప్రతి ఒక్కరికి అల్లా దేవుడి కరుణా కటాక్షాలు ఉండాలని ఆకాంక్షించారు. ఇస్తిమా కార్యక్రమానికి తన వంతు సహకారం అందిస్తామని శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ ఫయాజుర్ రెహమాన్, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహ్మద్‌ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొలిమి హరూన్‌బాషా, కౌన్సిలర్లు కొలిమి చాన్‌బాషా, గౌస్‌ఖాన్, అల్తాఫ్, రౌనక్, వండాడి సర్పంచ్ ముసల్‌రెడ్డి, జాకీర్, ఫయాజ్ అహ్మద్ అన్నా సలీం, మాజీ కోఆప్షన్ జాఫర్ అలీఖాన్, జీఎండీ ఇర్షాద్, నవాజ్, మూసుఫ్‌ఖాన్ పాల్గొన్నారు.

## కాగడాల అలంకరణలో కోర్టులో గంగమ్మ

మదనపల్లె, నవంబర్ 29 ప్రభాతవార్త :

మదనపల్లె పట్టణంలోని కోర్టులో గంగమ్మ కాగడాల అలంకరణలో భక్తులకు దర్శనం ఇస్తున్నారు. శుక్రవారం వేకువజామునే ఆలయ ప్రధాన అర్చకులు సుస్మిత్ సాయి అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొపి పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అమ్మవారికి నైవేద్య రూపంలో ప్రసాదాలు సమర్పించారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి అమ్మవారి దర్శనభాగ్యం కల్పించారు.

